


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -48 ఆదివారం 20 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్య

### తీవ్రంగా స్పందించిన భారత్

**దివాజ్‌పుర్‌కు చెందిన భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య**

**ఈ హత్య తమను ఎంతగానో కలిచివేసిందన్న భారత్**

**మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉందన్న భారత్**



బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు భబేష్ చంద్ర రాయ్ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను కిడ్నాప్ చేసి, హత్య చేశారు. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య తమ దృష్టికి వచ్చిందని, ఇది తమను ఎంతగానో కలిచివేసిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనార్టీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది మరొక ఘటన అని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివక్ష లేకుండా మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

భబేష్ చంద్ర రాయ్ ఉత్తర బంగ్లాదేశ్‌లోని దివాజ్‌పుర్‌కు చెందిన హిందూ మైనార్టీ నేత. గురువారం సాయంత్రం ఆయనకు ఫోన్ కాల్ రాగా, తాను ఇంట్లోనే ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత నలుగురు వ్యక్తులు ఇంటికి వచ్చి ఆయనను బలవంతంగా లాక్కెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, నరబరి గ్రామంలో తీవ్ర గాయాలతో కనిపించారు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.



# అభివృద్ధికి కొందరు అడ్డు

## తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగాలు

**ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి**

**మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు**

**"తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌కు చెందిన రెండు ప్రముఖ సంస్థలతో విజయవంతమైన చర్చలు**

**జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ జపాన్‌కు చెందిన టెర్న్ గ్రూప్ రాజ్ గ్రూప్ లతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోమిగతాది 2లో...

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

**కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన**



హైదరాబాద్,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు-చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

## 22న తెలంగాణ ఇంటర్ ఫలితాలు.!

### ఫలితాలను విడుదల చేయనున్న మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**
ఇంటర్ బోర్డు వెబ్ సైట్ లో కూడా అందుబాటులో ఫలితాలు తెలంగాణలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ఇంటర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు ఇంటర్ బోర్డు సిద్ధమయింది. ఈ నెల 22న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలను విడుదల చేయబోతున్నారు. 22వ తేదీ ఉదయం నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో డిప్యూటీ సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫలితాలు బోర్డు అధికారిక వెబ్ సైట్ **tsbie.cgg.gov.in** లేదా **results.cgg.gov.in** లో అందుబాటులో ఉంటాయి. తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు జరిగాయి. 9,96,971 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. ఫలితాలను



విడుదల చేసిన తర్వాత నెల రోజుల్లో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

## బిజెపిని గెలిపించేందుకే కెటిఆర్ తాపత్రయం

**: మహేశ్ కుమార్ గౌడ్**

**లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకే**

**అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికే**

**బిజెపితో బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం**

**టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్**




2లో.

## ఇండియాకు వెళ్లుతా మోడీని కలుస్తా

**టెస్లా విస్తరణకు మస్క్ దూకుడు**



2లో.

## బలం లేదు కాబట్టే బరిలోకి దిగలేదు

**హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎంఎల్‌సిఎన్నికకు దూరంగా ఉంటాం**

**కౌన్సిలర్లకువిప్ జారీ చేస్తాం ధిక్కరించిన వారిపైచర్యలు తప్పవు**

**బిఆర్ఎస్ ఆవిర్భావ సభతెలంగాణ ప్రజల ఇంటి పండుగ**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎంఎల్‌సి ఎన్నిక పోలింగ్‌కు బిఆర్ఎస్ దూరంగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రకటించారు. బలం లేదు కాబట్టే స్థానిక సంస్థల కోటా ఎంఎల్‌సి ఎన్నికలో అభ్యర్థిని పోటీలో పెట్టలేదని చెప్పారు. ఎన్నికకు హాజరు కావద్దని పార్టీ తరఫున కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, విప్ ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. బిజెపి వద్దు.. ఎంఐఎం వద్దు.. ఇరు పార్టీలకు సమదూ రం పాటించాలని అన్నారు. ఈ నెల 24వ తేదీన ఓటింగ్‌కు అందరూ దూరంగా ఉండాలని పార్టీ నేతలకు కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం గ్రేటర్ హైదరాబాద్ నేతలు, కార్యకర్తలతో బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశంలో జరిగింది.మిగతాది 2లో...



## రైతులకు భూభారతి మహాప్రసాదం

- ధరణి నాలుగు గోడల మధ్యతయారు చేసిన చట్టం
- చెప్పినట్లే ధరణినిబంగాళాఖాతంలో కలిపేశాం
- సాదాబైనామా రైతులకుపరిష్కారం చూపాం
- అవగాహన సదస్సులో రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



2లో.

## మరోమారు హైడ్రా దూకుడు

**ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత**

**-మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు**



2లో

# చర్యలు అందరిపైనా ...నాపైనేనా..
## మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్



హైదరాబాద్**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** : తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# బిజెపిని గెలిపించేందుకే కెటిఆర్ తాపత్రయం: మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకే కెటిఆర్ తాపత్రయ పడుతున్నారని టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికే బిజెపితో బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆయన పేర్కొన్నారు. శనివారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ బిజెపి పార్టీకి కట్టుబానిసలా కెటిఆర్ పని చేస్తున్నారని ఆయన విమర్శించారు. సంఖ్యా బలం లేని బిజెపి బిఆర్ఎస్ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తోందని ఆయన ఆరోపించారు. దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న బిఆర్ఎస్ నాయకులు అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బిజెపితో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పని చేసిన బిఆర్ఎస్ నాయకుల అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోడీకి దాసోహమయ్యారని ఆయన ఆరోపించారు. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బిజెపి రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేస్తుందన్నారు. సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన బిఆర్ఎస్ నాయకులు బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా అని కెటిఆర్‌ను పిసిసి అధ్యక్షుడు నిలదీశారు.

పదేళ్లలో మోడీ నిర్ణయాలకు మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడటానికి బిజెపికి ఊడిగం చేసింది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్‌లు హెచ్‌సియూపై దుష్ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. పదిహేను నెలల స్వల్ప కాలంలో రికార్డు స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యోగాలివ్వడం, రైతు, మహిళా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం, బిసిలకు 42 రిజర్వేషన్లు ఇవ్వడం, ఎస్సీ వర్గీకరణ చేయడం, పేదలకు సన్నబియ్యం అందించడం వంటి గొప్ప పనులను రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆయన ఫైర్ అయ్యారు.

# ఇండియాకు వెళ్లుతా మోడీని కలుస్తా
### టెస్లా విస్తరణకు మస్క్ దూకుడు



న్యూయార్క్ : తనకు భారత్ అంటే అభిమానం అని, తాను ఈ ఏడాది చివరిలో భారతదేశ పర్యటనకు వెళ్లుతానని ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలన్ మస్క్ తెలిపారు. ఇండియాకు వెళ్లి రావాలనే ఆలోచన ఉందన్నారు. ఒక్క రోజు క్రితం ప్రధాని మోడీ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడారు. దీనిపై టెస్లా అధినేత స్పందించారు. మోడీతో మాట్లాడటం తనకు అపార సంతోషం కల్గించిందని తెలిపారు. చివరికి అంతరిక్షం వరకూ కూడా మస్క్ కార్యకలాపాలు విస్తరించుకుని ఉన్నాయి. ట్రంప్ 2 దశలో మస్క్‌కు ట్రంప్ అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారు. ఆయనను ట్రంప్ తమ అధికార యంత్రాంగంలో కీలక బాధ్యతల్లోకి తీసుకున్నారు. పైగా ప్రభుత్వ సమర్థత పెంపుదల, వ్యయంలో కోతకు సంబంధించిన విభాగానికి సారథిని చేశారు. టెస్లా కంపెనీ అధినేత అయిన మస్క్ భారతదేశంలో పర్యటించే నేపథ్యంలో భారతదేశంతో ఆ సంస్థ వ్యాపారం , సాంకేతిక వినిమయం , ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ శక్తితో పనిచేసే వాహనాల అమ్మకాలకు భారతదేశంలో అవకాశాలు ఉంటాయి. ఎలన్ మస్క్ పెద్ద ఎత్తున భారతీయ మార్కెట్ లో విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా ఇతర నగరాలలో టెస్లా కారు షోరూంల ఏర్పాటుకు , మరింతగా లావాదేవీల విస్తరణకు రంగం సిద్ధం అయింది. జనవరిలో ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు మస్క్‌తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అప్పుడు ఇరువురు నడుమ పలు కీలక వ్యాపార విషయాలు ప్రస్తావనకు వచ్చాయి.

# మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం!



హైదరాబాద్,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రమాదం తప్పింది. శనివారం నాడు భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సు కోసం నాగర్‌కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్‌కుమార్ హెలికాప్టర్‌లో వెళ్లారు. కలెక్టరేట్ ప్రాంగణంలో హెలికాప్టర్ ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో కింద ఉన్న గడ్డిపై పడి అగ్నిప్రమాదం సంభవించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. దీంతో మంత్రి పొంగులేటితో పాటు కాంగ్రెస్ నేతలకు ప్రమాదం తప్పింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# అభివృద్ధికి కొందరు అడ్డు

**(మొదటి పేజి తరువాయి)**

రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు ఈ ఒప్పందాల ద్వారా, రాబోయే 1%-%2 సంవత్సరాల్లో జపాన్‌లోని వివిధ రంగాల్లో 500 ఉద్యోగ అవకాశాలు తెలంగాణ యువతకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ఆరోగ్య సంరక్షణ రంగంలో 200, ఇంజనీరింగ్ (ఆటోమోటివ్, మెకానికల్, ఐటీ) రంగంలో 100, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం (సివిల్, భవన నిర్మాణం, పరికరాల నిర్వహణ)లో 100 ఉద్యోగాలు ఉన్నాయి.

టోక్యో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే TERN గ్రూప్, జపాన్‌లో సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్ మరియు నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్‌లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్‌తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ మరియు నియామకాలలో TOMCOMతో ఇప్పటికే సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందించే లక్ష్యాన్ని ఈ ఒప్పందాలు స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. అనంతరం జపాన్ తెలుగు సమాఖ్య ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ కు పరిశ్రమలు రావాలి తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని ఆయన అన్నారు రాష్ట్రము అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు న్యూయార్క్‌లో హడ్సన్ రివర్ ఫ్రంట్, లండన్‌లో థేమ్స్, సియోల్ నగరంలో రివర్ ఫ్రంట్లతో పాటు టోక్యో నగరంలో వాటర్ ఫ్రంట్లను పరిశీలించామని, ఇదే కోవలో హైదరాబాద్ నగర అభివృద్ధికి మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టామని ఆయన చెప్పారు. కాలుష్యం కారణంగా ఢిల్లీ నగరం స్తంభించిపోయే పరిస్థితులను



గమనిస్తున్నాం, ఇలాంటి పరిస్థితుల నుంచి గుణపాఠం నేర్చుకోవలసిన. అవసరం ఉందని ఆయన అన్నారు మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల వంటి ప్రాజెక్టులు తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. ఐటీ, ఫార్మా వంటి రంగాల్లో సాధించాల్సినంత ప్రగతి సాధించామని, ఇతర రంగాల్లో అభివృద్ధి సాధించాలని చెప్పారు.ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించడంలో అందరి సహకారం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జపాన్ తెలుగు సమాఖ్య ప్రతినిధులు, టోక్యో నగరంలో స్థిరపడిన ప్రవాస తెలుగు వారు పాల్గొన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు
### ఎపి ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత -మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు.ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న



సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు-సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని.. కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు మహాప్రసాదం భూభారతి

గద్వాల, ధరూర్ ఏప్రిల్ 19:**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు



దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టం లో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 ? పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాలొన్నారు.

**- అలిగిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**
**- స్టేజీ కింద ప్రజలతో కలిసి కూర్చున్న సరిత**

మంత్రి పర్యటన ఉద్రిక్తతల మధ్య సాగింది. ఎమ్మెల్యే వర్గం 30 వాహనాలతో కాన్వాయ్ రాగా.. సరిత వర్గం కూడా దాదాపు అన్ని వాహనాలతో వచ్చారు. సమావేశం ప్రాంగణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరుకోగానే సభావేదికపైకి పిలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్యే, ఎంపీలను పిలిచారు. మంత్రి వెంట వచ్చిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరితలను పిలవకపోవడంతో కార్యకర్తలు, నాయకులు నిరసనతో పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ గందరగోళం మధ్యనే సభ ప్రారంభమైంది. ఆ వెంటనే సంపత్‌కుమార్ అక్కడి నుంచి వెళ్లి మంత్రి వాహనంలో కూర్చున్నారు. సరిత వేదిక కింద కుర్చీలో కూర్చున్నారు. సరిత వర్గం వారు ఎంపీతో వాగ్వాదం చేయడంతో ఎంపీ మల్లురవి కూడా కిందనే సరిత వద్ద కూర్చున్నారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా ఇరువర్గాల నాయకులు అనుకూల, వ్యతిరేక నినాదాలు చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడే సమయంలో మాత్రం అందరు శ్రద్ధగా విన్నారు. వాహనంలో వెళ్లేటప్పుడు మంత్రి రెండు నిమిషాలు సరిత, తిరుపతయ్యలతో మాట్లాడి వెళ్లిపోయారు.

# బలం లేదు కాబట్టే బరిలోకి దిగలేదు

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సమావేశానికి కెటిఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎంఎల్ఎలు ముఠా గోపాల్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఎంఎల్‌సిలు దాసోజు శ్రవణ్, వాణీదేవి, గ్రేటర్ హైదరాబాద్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని కాలనీలు, బస్తీల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి 27 నాటి ఆవిర్భావ సభ కోసం దండులా కదలాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 27న జరిగే బిఆర్ఎస్ ఆవిర్భావ సభ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అని పేర్కొన్నారు.

ఎన్‌టిఆర్ టిడిపి తర్వాత.. 25 ఏళ్ల పాటు పార్టీని నడిపింది కెసిఆర్ మాత్రమేనని ఉద్ఘాటించారు. టిడిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొని కెసిఆర్ పార్టీ పెట్టారని గుర్తుచేశారు. కులబలం, ధనబలం లేకుండా కెసిఆర్ పార్టీని స్థాపించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌కు హైదరాబాద్ నగరంలో గతంలో స్థలం ఇవ్వలేదని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన స్థలాన్ని పార్టీకి ఇస్తే నాటి ప్రభుత్వం ఆఫీసును ఖాళీ చేయించిందని పేర్కొన్నారు. కెసిఆర్ దీక్ష, పోరాటంతోనే తెలంగాణ వచ్చిందని, ప్రజలు ఏ పాత్ర ఇచ్చినా బిఆర్ఎస్ సమర్థంగా పోషిస్తుందని తెలిపారు. చేసినవి చెప్పుకోనందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని పేర్కొన్నారు. 17 నెలల్లో బిఆర్ఎస్ గ్రాఫ్ బాగా పెరిగిందని వ్యాఖ్యానించారు.

పథకాలకు పైసలు లేవని చెబుతూ, లక్షన్నర కోట్లు పెట్టి మూసీ కడతానని రేవంత్ రెడ్డి అంటున్నారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం హైడ్రా, మూసీ, హెచ్‌సియు భూముల పేరుతో అరాచకాలు చేస్తోందని మండిపడ్డారు. కోర్టు సెలవులను చూసుకొని మరి పేదల మీద హైడ్రా ప్రతాపం చూపించిందని, హైకోర్టు మొట్టికాయలు వేసిన హైడ్రా తన పనితీరు మార్చుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా దెబ్బకు హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పతనమైందని, లక్షలాది మంది ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని ఎంతోమంది పేదల కడుపు మీద కాంగ్రెస్ కొట్టిందని మండిపడ్డారు.

# భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి

## - మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్






**వరంగల్/ఏప్రిల్ 19(జర్నలిస్ట్ వార్త):** భూభారతి చట్టం 2025 ననుసరించి నర్సంపేట నియోజకవర్గం పరిధిలో శనివారం దుగ్గొండి రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ భూములను రక్షించుకొనుటకు వారసత్వ భూములను తల్లిదండ్రుల అనుమతితోనే అనుభవించే హక్కును కల్పించిందని, ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ఎంపీ బలరాం నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూ భారతి అన్నారు. గ్రామాల్లో అన్ని భూముల సమస్యలు త్వరితంగా పరిష్కారం అవుతాయని, ఎమ్మార్వో నుండి రాష్ట్ర రెవెన్యూ కమిషనర్ వరకు సమస్యలు పరిష్కారం అవుతాయని, భూముల సమస్యల పరిష్కారం 80 శాతం తహశీల్దార్ వద్దనే పరిష్కరించబడతాయని,ఆర్డీఓ 15 శాతం కలెక్టర్ 5 శాతం భాధ్యతలు ఉంటాయి. లావని పట్టాల భూములను సేద్యం చేసుకొనే రైతుకు హక్కులు కల్పిస్తాం అన్నారు. నామ మాత్రము భూ సమస్యలు క్రమ పద్ధతిలో పరిష్కారం చేస్తాం అన్నారు.

**భూ భారతి పోర్టర్ ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ1999 పట్టాదారు పాసు బుక్ చట్టం నుండి ఆర్ఓఆర్ చట్టం 2020 లో కొన్ని సమస్యలు ఉత్పన్నమైనాయని, అందుకు ప్రజా పాలన ప్రభుత్వం భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 ను తెచ్చిందని అన్నారు. పట్టాదారు పాసు బుక్ ఉంటేనే భూమిపై భలం ఉంటుందని, ధరణి పోర్టర్ నుండి భూ భారతి పోర్టర్ ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయి. భూముల పాసు బుక్ లో తప్పులు ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్న పోర్టర్ ద్వారా సమస్యలను అప్పీల్ చేసుకోవచ్చునని అన్నారు. ఆర్డీఓ నుండి కలెక్టర్ వద్దకు అప్పీల్ వచ్చి సమస్యలు పరిష్కారం అవుతాయి. సర్వే వ్యవస్థ బలోపేతం చేయాల్సి ఉన్నది. ఈ వ్యవస్థలు బలోపేతం కాగానే పోర్టర్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమలు అవుతాయి. కుటుంబ సభ్యులు భూముల సమస్యలు స్థానిక ఎమ్మార్వో బాదితుల ఇండ్లల్లోకి వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తారని అన్నారు. అధికారుల జవాబుదారీ తనంగా ఉండడానికి కొత్త భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు. పట్టా పాసు బుక్ లో భూమి నక్షా ఉంటుందని, అందుకే భూదార్ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. భూముల పట్టాలలో తప్పుల సమరణ కోసం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ , మ్యూటేషన్ పట్ల సెక్షన్ 7 ప్రకారంగా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ నెల 30 వరకు భూభారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అతను కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, దుగ్గొండి మండల ప్రత్యేక అధికారి జి సంగీతలక్ష్మి, ఎంపీడీవో అరుంధతి, ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పాల్వాయి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరు పాటి పరామర్శ




**రాయపర్తి/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య, బూడిద రాజు,గంగారపు వెంకన్న లు ఇటీవల వివిధ కారణాలతో మరణించగా శనివారం మృతుల కుటుంబాలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి వేరు వేరుగా 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, అశోక్,కత్తి సోమన్న, ముద్రబోయిన శ్రీనివాస్, బూడిద యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిల్లా సుదీర్ రెడ్డి



**రాయపర్తి/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కసరబోయిన శ్రీనివాస్ యాదవ్ మామ వల్లపు వెంకన్న రంగాపురం గ్రామంలో మరణించగా వారి పార్థివ దేహానికి శనివారం టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండి నయీమ్,కోతి వీరన్న,రాంబాబు, రాజన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికారంతోనే తల్లి బిడ్డల్లో సరైన ఎదుగుదల

### ఆయుష్ మండల వైద్యాధికారిని డా. గజవెల్లి ఉషారాణి.



**రాయపర్తి/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):** పౌష్టికాహారం వినియోగంతోనే తల్లి బిడ్డల్లో సరైన ఎదుగుదల సాధ్యమవుతుందని ఆయుష్ మండల వైద్యాధికారిని డా. గజవెల్లి ఉషారాణి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ నేతృత్వంలో ఆయుష్ అవేర్నెస్ పోషణ్ పక్వాడ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం బాలింతలు గర్భిణీలు కిశోర బాలికలకు ఆయుష్ శాఖ సాధ్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేసి యోగ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శ్రీలక్ష్మి, విష్ణు, కల్పన, ఏఎన్ఎం వనిత, అంగన్వాడి టీచర్లు వీధ చంద్రకళ, గారే కవిత, ఆశా వర్కర్లు రాజేశ్వరి, రజిత, రజియా, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి 50,116 విరాళం



**రాయపర్తి/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ముదిరాజ్ ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి శనివారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అదినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 50116 రూపాయలను గుడి కమిటి సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, అశోక్,పిట్టల వెంకటయ్య, కత్తి సోమన్న, ముద్రబోయిన శ్రీనివాస్, కత్తి సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పోషణ భారమై వ్యక్తి ఆత్మహత్య

పర్వతగిరి/ఏప్రిల్ 19(జర్నలిస్ట్ వార్త): కుటుంబ పోషణ భారమై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పర్వతగిరి మండలం కొంకపాక గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొక్కల దేవేందర్ (30) కుటుంబ పోషణ నిమిత్తం పలుచోట్ల అప్పులు తెచ్చారు. దీంతో కుటుంబ పోషణ బారమవ్వడమే కాకుండా కడుపునొప్పిని భరించలేక ఈనెల 17వ, తేదీన మందు తాగి సాయంత్రం ఇంటికి రాగా, అతని భార్య బొక్కల రజిత అతనిని 108 అంబులెన్స్ ద్వారా ఎంజిఎం హాస్పిటల్ తరలించింది. కాగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య బొక్కల రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం

## - ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్/ఏప్రిల్ 19(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలోని దుగ్గొండి మండలం ముద్దునూరు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు దిద్దే సరోజన చేరాలు కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. మీతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలా మంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్లో కొనుక్కుని తినేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూరేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం చాలా బాగుందని, మన ప్రాంతంలో రైతులు పండించిన వరిధాన్యపు బియ్యాన్ని మనం తినే అవకాశం దక్కడం అదృష్టంగా భావించాలని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా రేషన్ దుకాణాల్లో బియ్యం నిల్వలు లేకుండా ప్రతీకార్డుదారు సన్నబియ్యం తీసుకెళు న్నారన్నారు. ఇప్పటి వరకే రేషన్ దుకాణాల్లో 90శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కాలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే

### - నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులకు పట్టాల పంపిణీ






**ఐనవోలు/ఏప్రిల్ 19(జర్నలిస్ట్ వార్త):** ది పిల్లల భవిష్యత్తు కోసం ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు బలమైన పునాది వేయాలని మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ ప్రాథమిక విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశాఖ అధికారి పులి ఆనందం మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఒంటిమామిడి పల్లి పాఠశాల పేరు మారుమోగి పోతుందని కొనియాడారు. విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్య, పీహెచ్ డి లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఏడాది చివరన అధికారికంగా స్నాతకోత్సవం నిర్వహించి ఆ కార్యక్రమంలో పట్టాల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. దీనికి భిన్నంగా ఒంటిమామిడి పల్లి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ప్రోత్సాహంతో, ఉపాధ్యాయులు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు రంగు రంగుల గౌన్లు వేసి యూనివర్సిటీ స్థాయిలో చిన్నారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై వారి పిల్లల ఫోటోలను కెమరాల్లో బంధించుకున్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల తల్లిదండ్రులకు పాఠశాలపైన సదభిప్రాయం కలగటమే కాకుండా, ఉపాధాయులకు తల్లిదండ్రులకు చక్కటి అవినావ భావ సంబధం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, వైస్ చైర్మన్ గోనె రాజు, సభ్యులు కరుణాకర్, రాజు, అడ్వైజర్ మొహమ్మద్ రఫీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607 తెలుగు దిన పత్రిక

# యోగ పై అవగాహన అవసరం

**-తల్లాడలో హెూమియోహెల్త్ క్యాంప్**

**-వైద్యాధికారి డాక్టర్ నీలిమ, -హెచ్ఎం ఉంగరాల వెంకటేశ్వరావు**




**తల్లాడ/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):**యోగ పై అవగాహన వసరమని మండల వైద్యాధికారి డాక్టర్ నీలిమ,హెచ్ఎం ఉంగరాల వెంకటేశ్వరావు అన్నారు. శనివారం తల్లాడ మండలం లో పోషణ్ పక్వాడ 2025లో భాగంగా డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ హైదరాబాద్ ఆదేశాల అనుసారం తల్లాడ మండల హెూమియో వైద్యాధికారి డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఉంగరాల వెంకటేశ్వరావు మాట్లాడుతూ తల్లాడలో విద్యార్థులకు రక్తహీనత రాకుండా తీసుకోవలసిన ఆహార పదార్థల గురించి వివరించారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల్లు తెలిపారు. యోగ ద్వారా యోగాసనాలు వేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య పై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆయుష్ హెూమియో సిబ్బంది యోగా ఇన్స్ట్రక్టర్ భవాని ఎంఎన్ఓ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుడు నరేష్ కు వెలువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు

**-పేద ప్రజలకు అన్నివేళలా నా సహాయాలు అందిస్తా - ప్రజల దీవెనలే నా అండ : కొలిశెట్టి నరేష్**

**ఏన్కూర్/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):**
మండలంలో ఉన్న అట్టడుగు వర్గాల వారికి, అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన పేద ప్రజలకు అన్నివేళలా సహకారాలు అందిస్తున్న గాయత్రి హెల్పింగ్ హాండ్స్ అధినేత, గ్రామీణ వైద్యుడు, కొలిశెట్టి నరేష్ కు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఏన్కూర్ మండలంలోని తనకంటూ సుస్థిరమైన స్థాన నేర్పరచుకొని బడుగు,పేద వర్గాల, ప్రజలకు తోడుగా ఉంటూ వస్తున్నాడు, గాయత్రి హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం నుండి ఇప్పటివరకు చాలా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు రాజకీయ నాయకుల మన్నను పొందుతూ తనకంటూ మంచి పేరును సంపాదించుకోన్నారు. కరోనా టైం లో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. ఇలాంటి గొప్ప మనసు ఉన్న గ్రామీణ వైద్యుడు నరేష్ కు, ప్రజా ప్రతినిధుల తరఫునుండి, ఏన్కూరు మండల



ప్రజల తరఫునుండి, ఆంధ్ర రాష్ట్రం నుండి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లి వెత్తాయి. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి



మండలంలో ఉన్న ప్రజలకు మరింత చేరువులోని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

# నిరుపేదలకు వరం పోషన్ అభియాన్: సిడిపీఓ.




**సత్తుపల్లి/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):**నిరుపేదలకు వరం పోషణ అభియాన్ అని,చిన్నారులకు అంగన్వాడి కేంద్రాలలో బలమైన పౌష్టికాహారం అందిస్తున్నామని సత్తుపల్లి సీడీపీవో కనకదుర్గ అన్నారు. శనివారంసత్తుపల్లి మండలం గంగారంలోని రైతువేదిక వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ నిర్వహించారు. అదేవిధంగా గర్భిణీలకు సీమంతాలు,చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు చేశారు. గర్భిణీ స్త్రీలకు పలు ఆరోగ్య సలహాలు సూచనలు చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పెద్దమ గుడికి సుమారు 5 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి లింగగిరి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ మండల నాయకులు భూమి పూజ చేసిశనివారం ప్రాభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు చిందం కుమార్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మాజీ సర్పంచ్ లు భాస్కర్, చంద్రయ్య,గణేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్ధేన రమేష్,తప్పేట రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు,రూపిక శ్రవణ్ కుమార్,యువజన కాంగ్రెస్ నాయకుడు మాధారపుచరణ్ కుమార్,మాజీ ఎంపిటిసి వెంకన్న,అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్,చీకటి చిన్న రాజు,భూక్య శ్రీనివాస్, సప్పిడి సాగర్,నరేష్, ప్రభాకర్,అశోక్,రాంచంద్రు,శ్రీను, సాల్మోన్,వెంకన్న, ప్రణయ్,అశోక్,రాంచంద్రు, దాసరి చిన్న కట్టయ్య,రాకం శ్రీను, సంపత్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి




**తల్లాడ/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన షేక్ నజీమా, కల్యాణ లక్ష్మి చెక్కు, సిఎంఆర్ చెక్కులను మంజూరు అయింది. ఈ సందర్భంగా శనివారం తల్లాడలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ్ లక్ష్మి పంపిణీ చేస్తున్నారని తెలిపారు. బిల్లుపాడు గ్రామంలోకి చెక్కులు అందించిన, జక్కంపూడి కిషోర్, చేతుల మీదుగా, షేక్ నజీమా చెక్కులను అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో బిల్లుపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులుదీవె లకృష్ణయ్య, సామినేని రామ్ప్రారావు, జక్కంపూడి రమేష్, సలీం భూషణం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



పర్వతగిరి/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త): మండలంలోని చింత నెక్కొండ గ్రామ మాజీ యంపిటిసి, పర్వతగిరి మండల మాజీ యంపిటిసి ఫోరం అధ్యక్షులు దబ్బేట యాలద్రి శనివారం బీజేపీ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పర్వతగిరి మండల నాయకత్వం ఆధ్వర్యంలో చింత నెక్కొండ గ్రామ సర్పంచ్ సుష్మా మహేష్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు. కల్లెద సొసైటీ చెర్మెన్ మోటపోతుల మనోజ్ గౌడ్., ఏనుమాముల మాజి డైరెక్టర్ బొయినపెల్లి యుగంధర్ రావు. రైతు బంధు జిల్లా నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు. మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్. మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు. చింత నెక్కొండ మాజి ఉప సర్పంచ్ ధన్ రొజ్ దేవేందర్. పర్వతగిరి మండల సోషల్ మీడియా బొట్ల భాస్కర్ నాగుల బాబు. చేదురి తిరుపతి. దబ్బుట నరేష్ రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తుజ్యోతి మందిరంలో 12 మంది శిష్యులకు పాదపూజ





**కరుణాపురం/ఏప్రిల్ 19(జర్నలిస్ట్ వార్త):**
కరుణాపురంక్రీస్తు జ్యోతి మందిరంలో డాక్టర్ రెవరెండ్ పాల్సన్ రాజ్, ప్రకాష్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం గుడ్ ఫ్రైడే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పూర్వం ఏసుక్రీస్తు తన 12 మంది శిష్యులకు ఎలాగైతే పాద పూజ చేశారో అలాంటి సన్నివేశాన్ని లక్షలాదిమంది ప్రజలు చూస్తుండగా క్రీస్తు జ్యోతి మందిరంలో డాక్టర్ రెవరెండ్ డాక్టర్ పాల్సన్ రాజ్ తన 12 మంది శిష్యులకు పాదపూజ చేశారు. ఈ సన్నివేశాన్ని వీక్షించిన క్రైస్తవ భక్తులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాల్సన్ రాజు, ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ యేసు శిలువ మార్గం గూర్చి, తాను పడిన శ్రమల గూర్చి, తాను కార్చిన ప్రతి రక్త బొట్టు ప్రజల శ్రేయస్సు కోరకేనని అన్నారు. ప్రజలు చేసిన పాపాలను తన రక్తంతో కడిగి పునీతం చేశారన్నారు.



ఏసుప్రభు మరణించి ఒక రోజంతా సమాధిలో ఉండి మరుసటి రోజున పునర్ జన్మిస్తారు. ప్రజలు ఏసు ప్రభువును చూసి ఎంతగానో ఆనందాన్ని వ్యక్తపరుస్తారని తెలిపారు. గుడ్ ఫ్రైడే నుండి ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా ప్రజల కోసం ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరికీ ఏసుప్రభు ఆశీస్సులు ప్రార్థించారు. ప్రపంచంలోని ప్రజలందరికి ఏసుప్రభు ఆశీర్వాదం ఉంటుందని చెప్పారు. ఈ వేడుకల్లో క్రీస్తు




జ్యోతి మందిర సంఘం సభ్యులు, యిర్మీయా తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**
నిర్దేశిత సమయానికి సరస్వతి పుష్కరాల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం మహదేవ్ పూర్ మండలం లోని కాళేశ్వరం లో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమానాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ చేపట్టిన పనులను పరిశీలించి విద్యుత్



స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, ,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు.ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పార్టీలో విభేదాలు సృష్టించడం తగదు

పర్వతగిరి/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త): భారతీయ జనతా పార్టీలో విభేదాలు సృష్టించడం తగదని బిజెపి నాయకులు భదావత్ మారుతి నాయక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో గిరిజనులను అనగదొక్కాలనే ఉద్దేశంతో కొందరు నాయకులు పనిచేస్తున్నారని లేనిపోని అపోహలు సృష్టిస్తూ పత్రికా ప్రకటనలు విడుదల చేస్తున్నారని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ మొదటి నుంచి గిరిజనులకు ప్రాధాన్య ఇస్తుందని, దానిలో భాగంగానే పదవులు వస్తున్నాయని అన్నారు. పార్టీపరంగా వచ్చే పదవులను అడ్డుకోవాలని కొందరు నాయకుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని ఇది సరైంది కాదని అన్నారు. మండల నాయకులు కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని పరస్పరం సహకరించుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.



# ప్రజా వైద్యాన్ని పరిహాసం చేసిన ప్రబుద్ధులకు
# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షాక్

**-రాష్ట్ర వ్యాప్తంగా 28 హాస్పిటల్స్ శాశ్వతంగా మూసివేత -ఖమ్మంలో 10 ప్రయివేటు హాస్పిటల్స్ సీజ్**

**-అయా హాస్పిటల్స్ యాజామాన్యాలను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం..?**

**-మళ్లీ ఆసుపత్రులు స్థాపించకుండా ఉండేలా అక్రమార్కులపై నిఘా ఉంచాలని ప్రభుత్వానికి పలువురి సూచన**







**ఖమ్మం/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):** తప్పుడు మార్గంలో వైద్యం చేయకుండా చేసినట్టుగా దొంగ బిల్లులు సృష్టించి. నాటకాలు ఆడి. ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్ కాజేయాలని చూసిన కేటుగాళ్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరఢా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడిన యాజమాన్యాలకు చెందిన హాస్పిటళ్లు మూసివేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఖమ్మం డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి ఈ మేరకు ఖమ్మం కు చెందిన పది హాస్పటలను సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు ఎదుర్కొంటూ తాము పత్తి గింజలమని చెప్పుకుంటూ పబ్బం గడిపిన వారి బండారం తేటతెల్లమైంది. కెరటం న్యూస్ తాజా సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లాలో పది హాస్పిటల్స్ సిఎంఆర్ ఎఫ్ నిధులు కాజేసిన హాస్పిటల్స్ యాజమాన్యాలను అరెస్టు చేసేందుకు కూడా రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం.

### ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అడ్డంగా బుక్కయిన పది హాస్పిటల్స్ వివరాలు...

చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి నిధులను కాజేసిన వ్యవహారంలో జిల్లాలోని 10 ఆసుపత్రులపై విజిలెన్స్ విభాగం మరియు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీలు ఆధారంగా హెల్త్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి ఆ పది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి మూసివేయాలని వచ్చిన ఆదేశాల మేరకు దిగివ తెలిపిన ఆ పది ఆసుపత్రులకు 1) శ్రీ వినాయక హాస్పిటల్ 2) శ్రీ కర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 3) సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 4) వైష్ణవి హాస్పిటల్ 5) సుజాత హాస్పిటల్ 6) ఆరెంజ్ హాస్పిటల్ 7) న్యూ అమృత హాస్పిటల్ 8) మేఘ శ్రీ హాస్పిట్లల్ 9) డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్ 10) గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లకు ఉత్తర్వులు జారీ చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారులు శనివారం మీడియాకు తెలిపారు.

### ప్రతిష్టాత్మకమైన ఐఎంఏకు తలవంపులు తెచ్చిన మాయగాళ్ళు

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఏపీ లోనే ఖమ్మం జిల్లా ఐఎంఎ కు ఒక ప్రతిష్టాత్మమైన, నిజాయితీ కలిగిన వ్యవస్థగా మంచి పేరు ఉంది. ఆధునిక




ప్రయివేటు వైద్య రంగంలో హైదరాబాద్ తరువాత ఖమ్మం పేరు ప్రముఖంగా ఉంది. ఎన్నో ఉద్యమాలకు ఎన్నో చారిత్రక పోరాటాలకు సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కూడా కేంద్ర బిందువుగా ఉన్న ఖమ్మం జిల్లా కు తల వంపులు తెచ్చేలా వ్యవహరించి చెయ్యని వైద్యానికి చేసినట్టుగా ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను మోసం చేసి అడ్డంగా దొరికిపోయిన ఖమ్మంకు చెందిన వివిధ ప్రైవేట్ ఆస్పత్రులు తమ తప్పుడు విధానాలతో మచ్చ తెచ్చారని జిల్లాలో తీవ్రమైన చర్చానియాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 28 హాస్పిటల్స్ సీజ్ చేయగా అందులో 10 ఖమ్మం నగరానికి చెందినవి ఉండటం విశేషం. ఇక్కడ కొందరు వైద్యం ముసుగులో జరుగుతున్న అక్రమ వైద్యానికి నిలువెత్తు నిదర్శనమని చర్చ జరుగుతోంది. కెరటం న్యూస్ కు అందిన తాజా సమాచారం మేరకు ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొని ప్రభుత్వానికి అడ్డంగా దొరికిన మాయగాళ్ల మరో పేరుతో కొత్త ఆసుపత్రులు నిర్మించి సరికొత్తగా వ్యవస్థలు నిర్మాణం చేసే అవకాశాలను ప్రభుత్వం పసిగట్టాలని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వారికి హాస్పిటల్స్ ప్రారంభించే అవకాశాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి
# భూ భారతి చట్టం తేవటం జరిగింది

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

**భూపాలపల్లి/ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం తేవటం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి నిపుణుల తో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా. పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో అపిల్ చేయడానికి అవకాశం. లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని కానీ భూ భారతి చట్టంలో తహాశీల్దార్ నుండి ఆర్డిఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లాడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి ఏడాది భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను నవనీకరణ చేస్తారని తెలిపారు. రైతులు



ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లోని రికార్డులు ఆధారంగా బ్యాంకర్లు రుణాలు ఇస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై ప్రతి ఒక్కరూ సమగ్రమైన అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ప్రభుత్వ పరంగాన్ ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూములకు హక్కులు, పట్టాదారు.పాసు పుస్తకాలు అందచేస్తామని, భూమి వివరాలను కూడా మ్యాపులోపొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున రెవెన్యూ అధికారులు సమగ్రమైన, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 4 మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. వచ్చే నెలలో మన జిల్లాలోఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ చట్టాన్ని. పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని, అందరం కలిసి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై




చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు.భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతో ఉపయోగపడు తుందని రైతులు అవగహన కలిగి ఉండాలని, ఏదేని సహాయతకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డులాగే భూధార్ కార్డు జారీ చేస్తామన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు.భూమిహక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్లోఅందరికీఅందుబాటులోఉంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో దరఖాస్తుకు పది రూపాయల ఫీజు చెల్లిస్తే తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్ గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 23 నుంచి జెఇఇ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

### 110 మంది మెయిన్ 2 విద్యార్థుల ఫలితాలు నిలిపివేత

**హైదరాబాద్,ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** జెఇఇ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నది. అర్హులైన విద్యార్థులు మే 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. జెఇఇ మెయిన్‌లో వచ్చిన స్కోర్ ఆధారంగా ర్యాంకులు కేటాయించి, టాప్ 2.50 లక్షల మందిని అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేస్తారు. జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 18న జరగనుండగా, ఫలితాలు జూన్ 2న విడుదల కానున్నాయి. కాగా, జెఇఇ మెయిన్ సెషన్ 2 ఫలితాలలో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపర్సంటైల్ స్కోర్‌ను శుక్రవారం రాత్రి వెల్లడించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో 110 మంది జెఇఇ మెయిన్ విద్యార్థుల ఫలితాలను ఎన్‌టిఎ నిలిపివేసింది. ఆ విద్యార్థులు అక్రమాలకు పాల్పడ్డారని, ఫోర్జరీ పత్రాలు ఉపయోగించినట్లు గుర్తించామని ఎన్‌టిఎ అధికారులు తెలిపారు. జెఇఇ మెయిన్ ఫలితాలలో జనరల్ విభాగంలో 93.102, ఇడబ్ల్యూఎస్‌లో 80.383, ఒబిసి కేటగిరీలో 79.431, ఎస్‌సి విభాగంలో 61.15, ఎస్‌టిలో 47.90 పర్సంటైల్ స్కోర్‌ను కటాఫ్‌గా నిర్ణయించారు. ఈ స్కోర్‌కు సమానం లేదా అంతకంటే ఎక్కువ స్కోర్ పొందినవారు మాత్రమే మే 18న జరగనున్న జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధించారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**సత్తుపల్లి/ఏప్రిల్19(జర్నలిస్ట్ వార్త):** థమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లిస్వగ్రామం లో ఉన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో శనివారం ఫోన్ లో మాట్లాడారు.స్వగ్రామం లో ఉన్న మంత్రి తుమ్మల కు రైతులు పలు సమస్యలను తెలుపగా వెంటనే మంత్రి తుమ్మల ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు.రైతులకు రావాల్సిన బోనస్ విషయం లో మిల్లర్లు కొంత మంది దళారులతో కుమ్మక్కు అయి రైతులకు నష్టం జరిగే విధంగా చేస్తున్నారు అని మంత్రి తుమ్మల ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలిపారు.ఈ విషయం పై తగు చర్యలు తీసుకోవాలి అని మంత్రి తుమ్మల కోరారు.రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు అని అలాంటి సంఘటనలు గుర్తించి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు.మంత్రి తుమ్మల చెప్పిన పలు సమస్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి అధికారులకు తగు సూచనలు,ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు..

# కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

**- వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**




**వరంగల్/ఏప్రిల్ 19(జర్నలిస్ట్ వార్త):** గ్రేటర్ వరంగల్ 17వ, డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామంలో శనివారం రైతులతో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన సన్న, దొడ్డు రకాల దాన్యం క్వింటాలకు రూ.2320 మద్దతు ధర అందిస్తామని, సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ అదనంగా ఉంటుందని రైతులకు వివరించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా బలపడుతున్నారని, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తుందని, పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పంతో పథకాన్ని ప్రవేశ పెట్టిందని, రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాల్మన్, జిల్లా నాయకులు వల్లుగ రాజు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా ప్రభుత్వం

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**





**పర్వతగిరి/ఏప్రిల్ 18(జర్నలిస్ట్ వార్త):** ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆడపిల్లల వివాహం కుటుంబాలకు భారం కాకూడదని ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సబ్ మార్కెట్ యార్డ్ లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్ నాయక్, ఏపిఎం కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఏఎంసీ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగానలో రెండ్రోజులు వర్షాలు

**ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్**



**హైదరాబాద్,ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# భూ భారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు




**కాజిపేట/ఏప్రిల్ 19(జర్నలిస్ట్ వార్త):** కాజీపేట మండలం కేంద్రంలోని మడికొండ ఆర్.ఎన్.ఆర్ గార్డెన్స్ లో శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అధ్యక్షతన భూ భారతి ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టంపై రైతులకు, ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని తెలిపారు. భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 17 నుంచి 29వ, తేదీ వరకు ప్రతి మండలంలో కుడా అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వివరించారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు ఈ చట్టం అవకాశం కల్పించిందని స్పష్టం చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వా త కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చని, దరఖా స్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డులు డిస్ ప్లే చేస్తారని వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు ఎన్ని రోజులలో పరిష్కరించాలి.. పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్‌కు వెళ్లాలనే దాని పై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్లకు అధికారాలను అప్పగించిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పీవోటీ, ఎల్‌టీఆర్, సీలింగ్ చట్టాల ఉల్లం ఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీచేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్,



మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయన్నారు. పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీచేస్తారని అన్నారు. స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్ట సమర్పించాలని తెలిపారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువులోగా పూర్తిచేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యూటేషన్ జరుగుతుందని ఈ సందర్భంగా తెలియచేశారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రైతులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

## నేటి నుంచి మే 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు

## జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ విధానంలో పరీక్షలు



అమరావతి, **ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**

ఆంధ్రప్రదేశ్లో లక్షలాదిమంది అభ్యర్థులు ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ ఎట్టకేలకు రానే వచ్చింది. శనివారం రాత్రి పాఠశాల విద్యా శాఖ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ ప్రకటించింది. ఉపాధ్యాయ అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 6 నుంచి జులై 6వ తేదీ వరకు కంప్యూటర్ విధానంలో ఆన్లైన్ పరీక్ష నిర్వహించ నున్నట్లు ప్రకటించారు. మెగా డీఎస్సీకి సంబంధించినపూర్తి సమాచారం, జీవో వివరాలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, సిలబస్, పరీక్ష షెడ్యూల్, నోటిఫికేషన్ తదితర వివరాలు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్సైట్ నందు అందుబాటులో ఉంటాయని విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. అన్ని పరీక్షలు నిర్వహించన తర్వాత తుది కీ విడుదల, అభ్యంతరాలు స్వీకరణ వంటి ప్రక్రియ చేపట్టనున్నారు. జులై 28, 29 తేదీల్లో మెరిట్ జాబితా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా కోటా 3 శాతం

## 2నుంచి 3 శాతానికి పెంచినట్లు మంత్రి వెల్లడి

అమరావతి,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**

ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్డ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు- వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధప్రదేశ్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు- శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయిం తీసుకున్నారు.

# నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

## అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా

## కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం -భావోద్వేగానికి గురైన హరీష్ రావు



సిద్దిపేట**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**

ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మిని మంచిగా చూసుకుంటాను. మా మమ్మికి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు.

అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఈ నెల 25న ఖగోళంలో ఆవిష్కృతం కానున్న మహాద్భుతం



అమరావతి, **ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**

ఈ నెల 25న గగనతలంలో ఓ అందమైన, మహా అద్భుతం ఆవిష్కృతం కానుంది. సౌరకుటుంబంలోని రెండు గ్రహాలు, నెలవంక (చంద్రుడు) సమీపంలోకి రానుండటంతో గగనతలంలో 'స్మైలీ ఫేస్' ఏర్పడనుంది. ఈ మేరకు సైన్స్ వెబ్‌సైట్ 'లైవ్‌సైన్స్' వెల్లడించింది.

ఏప్రిల్ 25న తెల్లవారుజామున ముందు శుక్రుడు, శని... చందమామ (నెలవంక)కు అతి సమీపంలోకి రానున్నాయి. ఒక దగ్గరే కనిపించనున్న ఆ మూడు... 'స్మైలీ ఫేస్' ఆకృతిని ప్రతిబింబించనున్నాయి. సూర్యోదయానికి ముందు అతి తక్కువ సమయం మాత్రమే కనిపించనున్న ఈ అద్భుత దృశ్యాన్ని ప్రపంచంలో ఎక్కడినుంచైనా వీక్షించేందుకు అవకాశం ఉంది. రెండు గ్రహాలు నయనాలుగా, నెలవంక చిరునవ్వుతో ఉన్న పెదాలుగా కనిపించనుంది. ఈ వివరాలను అమెరికా అంతరిక్ష సంస్థ నాసా సోలార్ సిస్టమ్ అంబాసిడర్ బ్రెండా కల్‌బర్ట్సన్ వెల్లడించారు. శుక్రుడు, శని ప్రకాశవంతంగా ఉండడంతో వాటిని మాములుగా వీక్షించవచ్చు. అయితే, స్మైల్ ఇమేజ్‌ను చూసేందుకు మాత్రం స్టార్‌గేజింగ్ బైనాక్యులర్, టెలిస్కోప్ అవసరం కానున్నాయి.

# 10లక్షల ఇళ్లకు సౌరకాంతులు

**దేశంలోని లక్షలాది కుటుంబాలకు ఉచిత సౌరశక్తి అక్టోబర్ నాటికి ఈ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని లక్ష్యం 2027 మార్చి నాటికి కోటి ఇళ్లకు సౌరశక్తి సరఫరా ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజనతో ప్రయోజనం**



హైదరాబాద్,**ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**

దేశంలో పునరుత్పాదక ఇంధన విభాగంలో విప్లవాత్మక మార్పు ను తెసూ, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన దేశంలోని లక్షలాది కుటుంబాలకు ఉచి త సౌరశక్తిని అందిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్‌టాప్ సోలార్ చొరవగా పేరుగాంచిన ఈ పథకం ఇప్పటివరకు 10 లక్షల ఇళ్లకు సో లార్ ఎనర్జీ అందించింది. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ నాటికి ఈ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2027 మార్చి నాటికి కో టి ఇళ్లకు సౌరశక్తిని సరఫరా చేయాలనే ఉద్దేశం తో ఈ స్కీం ముందుకు సాగుతోంది. పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటన ప్రకారం ఈ స్కీం ద్వారా ఇప్పటివరకు 1 మిలియన్ ఇళ్లకు పైగా సౌరశక్తిని అందించారు. ఇది భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను చేరుకునేందుకు చాలా కీలకమైన ముందడుగని చెప్పవచ్చు. గృహ యజమానులకు సౌర ఫలకాలను అమర్చుకోవడానికి 40శాతం వరకు సబ్సిడీ ఇస్తారు. 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.75% సబ్సిడీ వడ్డీ రేటుతో రూ. 2 లక్షల వరకు పూచీక త్తు లేకుండా రుణాలను అందిస్తున్నాయి. రూ. 78వేల వరకు సబ్సిడీ లభించనుంది. సంవత్సరానికి కేవలం 6.75శాతం వడ్డీ రేటుతో రూ. 6 ల క్షల వరకు రుణం తీసుకునే ఛాన్స్ ఉంటుంది. రూ.2 లక్షల వరకు రుణాలకు ఎలాంటి ఆదాయ పత్రాలు అవసరం లేదు. మొత్తం ఖర్చులో 90 శా తం వరకు బ్యాంకు ఫైనాన్స్ సదుపాయం ఉం టుంది. దరఖాస్తు దారుడు తప్పనిసరిగా భారతీ య పౌరుడై ఉండాలి. సౌర ఫలకాలను అమర్చడానికి అనువైన పైకప్పు గల ఇంటి యజమానిగా ఉండాలి. ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలి. ఇంతకు ముందు ఎలాంటి ఇతర ప్రభుత్వ సబ్సిడీని పొందకూడదు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజనకు దరఖాస్తు కోసం ముందుగా అధికారిక వెబ్‌సైట్ %ఫ్ట్రజూం:// జూఎంబతీఝస్త్రష్ఘుతీ.స్త్రశీజ.ఱఅ%/ను సందర్శించాలి. వినియోగదారుల ట్యాబ్‌లో'ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. (లేదా) 'కన్స్యూమర్ లాగిన్' పై క్లిక్ చేసి మీ మొబైల్ నం బర్‌ను నమోదు చేసి, ఓటీపీ ద్వారా ధృవీకరించాలి. మీ పేరు, రాష్ట్రం, ఇతర వ్యక్తిగత వివరాలను నమోదు చేసి, ఇమెయిల్ ఐడీ ధృవీకరించిన అనంతరం మీరు అవసరమైతే విక్రేత ఎంపికకు అవును లేదా కాదు అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి.

సోలార్ రూఫ్‌టాప్ కోసం దరఖాస్తు చేసుకోండి పై క్లిక్ చేసి, మీ రాష్ట్రం, జిల్లా డిస్కామ్ వంటి ఇత ర వివరాలను నమోదు చేయాలి. సాధ్యాసాధ్య అంగీకారాన్ని పొందిన తర్వాత, విక్రేతను ఎంపి క చేసుకుని మీ బ్యాంక్ వివరాలను సమర్పించా లి. ఆపై మీ సబ్సిడీ మంజూరైన తర్వాత సోలార్ ప్లాంట్‌ను అమర్చుకోవచ్చు. ఈ పథకం ప్రధానం గా దేశంలోని మధ్య తరగతి కుటుంబాలకు త క్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. దీని వల్ల విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు, దేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

# 8 గంటల పాటు

## మిథున్ రెడ్డిని ప్రశ్నించిన సిట్ అధికారులు

**ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు విచారణ ముమ్మరం చేసిన సిట్ మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్**



అమరావతి, **ఏప్రిల్18(జర్నలిస్ట్ వార్త):**

ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది.

ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

# లఖ్‌నవూ థ్రిల్లింగ్ విక్టరీ..

## రాజస్తాన్‌కు వరుసగా నాలుగో ఓటమి


ఆవేశ్ ఖాన్ 3/35

రాజస్తాన్ రాయల్స్ మరోసారి చివరి ఓవర్లో 9 పరుగులు చేయలేకపోయింది. థ్రిల్లింగ్ మ్యాచ్‌లో తడబడింది. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ విజయాన్ని నమోదు చేసింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రెండు పరుగుల తేడాతో ఓడిపోయింది. రాజస్తాన్ రాయల్స్ మరోసారి చివరి ఓవర్లో 9 పరుగులు చేయలేకపోయింది. థ్రిల్లింగ్ మ్యాచ్‌లో తడబడింది. చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ విజయాన్ని నమోదు చేసింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ రెండు పరుగుల తేడాతో ఓడిపోయింది. లఖ్‌నవూ అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ విభాగాల్లో రాణించి విజయం సాధించింది. చివరి ఓవర్లో బౌలర్ ఆవేష్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి రాజస్తాన్‌ను కట్టడి చేశాడు.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లఖ్‌నవూకు ఆరంభంలోనే షాక్ తగిలింది. మంచి ఫామ్‌లో ఉన్న ఓపెనర్ మిచెల్ మార్ష్ (4) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్, రిషభ్ పంత్ కూడా త్వరగానే పెవిలియన్ చేరారు. అయితే ఓపెనర్ మార్‌క్రమ్ (66), ఆయుష్ బదోనీ (50) హాఫ్ సెంచరీలతో ఆదుకోవడంతో పాటు చివర్లో అబ్దుల్ సమద్ (30) మెరుపు వేగంతో బ్యాటింగ్ చేయడంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో హసరంగా రెండు వికెట్లు తీశాడు. ఆర్చర్, సందీప్ శర్మ, తుషార్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

181 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు అద్భుత ఆరంభం దక్కింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (74)తో పాటు 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ (34) చక్కగా రాణించి తొలి వికెట్‌కు 85 పరుగులు జోడించారు. వైభవ్, నితీష్ రాణా వెంట వెంటనే అవుట్ అయ్యారు. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్ (39) చక్కగా రాణించాడు. అయితే చివరి ఓవర్లో 9 పరుగులు చేయాల్సిన దశలో రాజస్తాన్ బ్యాటర్లు మరోసారి తడబడ్డారు. కేవలం ఆరు పరుగులు మాత్రమే చేసి రెండు పరుగుల తేడాతో ఓడిపోయారు. లఖ్‌నవూ బౌలర్ ఆవేశ్ ఖాన్ మూడు వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు.


యశస్వి జైస్వాల్ (74)

## 2028 ఒలింపిక్స్‌లో ఒకే జట్టుగా

# ఇంగ్లండ్, స్కాట్లాండ్

లాస్ ఏంజెలిస్‌లో జరిగే 2028 ఒలింపిక్స్‌లో ఇంగ్లండ్, స్కాట్లాండ్ ఒకే జట్టుగా బరిలోకి దిగనున్నాయి. ఈ మేరకు స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు సీఈఓ ట్రూడీ లిండ్‌బ్లెడ్ ప్రకటించారు. బ్రిటన్‌కు చెందిన అథ్లెట్లు మొత్తం బ్రిటీష్ జట్టుగానే బరిలోకి దిగనున్నారు.

ఈ సందర్భంగా ట్రూడీ లిండ్‌బ్లెడ్ మాట్లాడుతూ... "మాకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుతో మంచి అనుబంధం ఉంది. గ్రేట్ బ్రిటన్‌గా బరిలోకి దిగేందుకు ఇప్పటికే చర్చలు జరిపాం. పురుషులు, మహిళల విభాగంలో ఆరేసి జట్లు తలపడనున్న ఈ విభాగంలో గ్రేట్ బ్రిటన్‌గా బరిలోకి దిగుతాం. జట్టు కూర్పు ఎలా అనే దానిపై మునుముందు నిర్ణయం తీసుకుంటాం. బ్రిటీష్ ఒలింపిక్ అసోసియేషన్ కోసం మేమంతా కలిసి ఆడేందుకు సిద్ధం" అని అన్నారు.

ఇక, దాదాపు 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్ లో క్రికెట్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. 1900 ఒలింపిక్స్ లో చివరిసారిగా క్రికెట్ ఆడటం జరిగింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లోనే క్రికెట్ ఆట కనిపించనుంది. ఇప్పటికే క్రికెట్‌కు సంబంధించిన కార్యాచరణ గురించి అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

పురుషులు, మహిళల విభాగంలో ఆరేసి జట్లు ఆడతాయి. ఒక్కో టీమ్ నుంచి 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించాల్సి ఉంటుంది. టీ20 ఫార్మాట్‌లో పోటీలు ఉంటాయి. కాగా, లాస్ ఏంజెలిస్ వేదికగా 2028 జూన్ 14 నుంచి జులై 30 వరకు ఒలింపిక్స్ జరుగుతాయి.








## ఉప్పల్ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు!

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్, ప్రముఖ రాజకీయ నాయకుడు అజారుద్దీన్ పేరును తొలగించాలని అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)ను ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్‌పై ఆయన ఈ రోజు విచారణ చేపట్టారు. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ తన పేరును పెట్టుకోవాలని నిర్ణయించుకొని, ఆ పేరు పెట్టారని, కానీ ఆ నిర్ణయం చెల్లదని అన్నారు. ఈ నిర్ణయంలో విరుద్ధమైన ప్రయోజనాలు ఉన్నాయని జస్టిస్ ఈశ్వరయ్య తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరును తొలగించాలని హెచ్‌సీఏను ఆదేశించారు. టిక్కెట్లపై కూడా ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండవద్దని తేల్చి చెప్పారు.

## ఐపీఎల్ లో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశి

### 14 ఏళ్ల సూర్యవంశికి జట్టులో స్థానం కల్పించిన రాజస్థాన్



ఐపీఎల్ లో డబుల్ హెడర్ లో భాగంగా, రెండో మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడుతున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కు జైపూర్ లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియం వేదిక. కాగా, ఈ మ్యాచ్ ద్వారా రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు వైభవ్ సూర్యవంశి చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ ఆడుతున్న అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు పుటల్లో చోటు దక్కించుకున్నాడు. వైభవ్ సూర్యవంశి వయసు 14 సంవత్సరాల 23 రోజులు మాత్రమే. ఈ టీనేజ్ కుర్రాడికి రాజస్థాన్ రాయల్స్ ఇంపాక్ట్ సబ్ స్టిట్యూట్స్ లో స్థానం లభించింది. వైభవ్ సూర్యవంశి బీహార్ కు చెందిన యువ క్రికెటర్. గత కొంతకాలంగా జూనియర్ క్రికెట్లో పరుగుల మోత మోగిస్తున్నాడు. ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్ లో సూర్యవంశి 58 బంతుల్లోనే సెంచరీ బాదాడు. ఆ తర్వాత ఆసియా కప్ అండర్-19 పోటీల్లోనూ 44 సగటుతో 176 పరుగులు చేశాడు. ఇక నేటి ఐపీఎల్ మ్యాచ్ లో రెగ్యులర్ కెప్టెన్ సంజు శాంసన్ గైర్హాజరీలో రియాన్ పరాగ్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. మరో వైపు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఆకాశ్ దీప్ బదులు ప్రిన్స్ యాదవ్ తుదిజట్టులోకి వచ్చాడు.

# జీటీ బంపర్ విక్టరీ..

**బట్లర్ 97 నాటౌట్..**

**ఆఖర్లో తెవాటియా మెరుపులు**

**ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపు**

**భారీ లక్ష్య ఛేదనలో జోస్ బట్లర్ (97) అజేయ ఇన్నింగ్స్**

**మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్: 203/8 (20 ఓవర్లు)**

**గుజరాత్ బౌలర్ ప్రసిధ్ కృష్ణకు 4 వికెట్లు.**

గుజరాత్ టైటాన్స్ చరిత్రలో ఇదే హయ్యస్ట్ ఛేజింగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో భాగంగా శనివారం జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (%+౮%) అద్భుత విజయాన్ని అందుకుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ (%ణజ%) తో జరిగిన 35వ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడిన జోస్ బట్లర్ (54 బంతుల్లో 97 నాటౌట్‌బీ 11 ఫోర్లు, 4 సిక్సలు) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఢిల్లీ నిర్దేశించిన 204 పరుగుల భారీ లక్ష్యాన్ని గుజరాత్ మరో 4 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఆఖరి ఓవర్లో గుజరాత్ విజయానికి 6 బంతుల్లో 10 పరుగులు అవసరం కాగా... మిచెల్ స్టార్క్ విసిరిన ఆ ఓవర్లో తెవాటియా వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి గుజరాత్ కు చిరస్మరణీయ గెలుపును అందించాడు. గత మ్యాచ్ లో ఇలాంటి పరిస్థితుల్లోనే బౌలింగ్ చేసిన స్టార్క్ సూపర్ ఓవర్ లో జట్టు విజయానికి కారకుడయ్యాడు. అయితే ఇవాళ ఆ మ్యాజిక్ ను రిపీట్ చేయలేకపోయాడు. తెవాటియా అతడికి ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. గుజరాత్ టైటాన్స్ జట్టు ఐపీఎల్ లో 200 పైచిలుకు లక్ష్యాన్ని ఛేదించడం ఇదే మొదటిసారి. గతంలో ఆ జట్టు సక్సెస్ ఫుల్ లక్ష్యఛేదన 198 పరుగులు.

### బట్లర్ నిలబెట్టాడు



204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (7) త్వరగా రనౌట్ అయ్యాడు. అయితే, మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (21 బంతుల్లో 36బీ 5 ఫోర్లు, 1 సిక్స్) కొన్ని మెరుపు షాట్లతో స్కోరు బోర్డును నడిపించాడు. సుదర్శన్ ఔటయ్యాక, క్రీజులోకి వచ్చిన జోస్ బట్లర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఒంటరి పోరాటం చేశాడు. అతనికి షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (34 బంతుల్లో 43బీ 1 ఫోర్, 3 సిక్సలు) నుంచి అద్భుతమైన సహకారం లభించింది. వీరిద్దరూ మూడో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు.

రూథర్‌ఫోర్డ్ ఔటైన తర్వాత, రాహుల్ తెవాటియా (3 బంతుల్లో 11లిబీ 1 ఫోర్, 1 సిక్స్) తనదైన శైలిలో మ్యాచ్‌ను ముగించాడు. గుజరాత్ జట్టు 19.2 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి 204 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.

### ఢిల్లీ భారీ స్కోరు... ప్రసిద్ధ్ కృష్ణ మాయ

అంతకుముందు, టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో కెప్టెన్ అక్షర్ పటేల్ (32 బంతుల్లో 39బీ 1 ఫోర్, 2 సిక్సలు), చివర్లో మెరుపులు మెరిపించిన అశుతోష్ శర్మ (19 బంతుల్లో 37బీ 2 ఫోర్లు, 3 సిక్సలు) టాప్ స్కోరర్లుగా నిలిచారు. వీరితో పాటు ట్రిస్టన్ స్టబ్స్ (31), కరుణ్ నాయర్ (31), కేఎల్ రాహుల్ (28) కూడా రాణించడంతో ఢిల్లీ భారీ స్కోరు చేయగలిగింది.

గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ఢిల్లీ జోరుకు కొంత కళ్లెం వేశాడు. మహమ్మద్ సిరాజ్, అర్షద్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, ఇషాంత్ శర్మ తలో వికెట్ దక్కించుకున్నారు.


జోస్ బట్లర్ (97)



# శ్రీవారిని దర్శించుకున్న సమంత

స్టార్ హీరోయిన్ సమంత నిర్మాణంలో రాబోతున్న తాజా చిత్రం 'శుభం'. 'చచ్చినా చూడాల్సిందే' అనేది క్యాప్షన్. ఈ సినిమాకు 'సినిమా బండి'ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తుండగా.. హర్షిత్‌రెడ్డి, శ్రీయా కొంతం, గవిరెడ్డి శ్రీనివాస్ తదితరులు ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మే 9 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ట్రాలాలా బ్యానర్‌పై నిర్మాతగా సామ్ ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా విజయం సాధించాలని తాజాగా సామ్‌తో పాటు- చిత్రయూనిట్ అంతా కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న సామ్‌తో పాటు శుభం చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. సామ్ క్రిస్టియన్ కావడంతో దర్శనంకి ముందు డిక్లరేషన్‌పై సంతకం చేసిన ఆమె అనంతరం స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్ర పటం అందజేశారు.



# పెళ్లి ఎప్పుడో చెప్పలేను

నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి త్రిష. అయితే, ఆమె వైవాహిక బంధంలోకి ఎప్పుడు అడుగు పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆమె పెళ్లి గురించి ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె వివాహంపై తన అభిప్రాయాన్ని బయటపెట్టారు. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని వ్యాఖ్యలు చేశారు. 'థగ్ లైఫ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమెను.. 'మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా.. నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకం లేదు. నాకు పెళ్లి అయినా ఓకే, కాకపోయినా ఫర్వాలేదని ఆమె బదులిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ షాకయ్యారు. త్రిష పెళ్లి గురించి కొంతకాలంగా వదంతులు వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. ఆమె ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారని ఇటీవల ప్రచారం జరిగింది. ఆ వదంతులను ఆమె ఖండించారు. పెళ్లి ఎందుకు చేసుకోలేదు అంటే నా వద్ద సమాధానం లేదు. పెళ్లి ఎప్పుడు చేసుకుంటానో మాత్రం నాకే తెలియదు. నా మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే కచ్చితంగా చేసుకుంటాను. నన్ను పెళ్లి చేసుకోబోయేవాడు జీవితాంతం నాకు తోడు ఉంటాడనే నమ్మకం కలగాలి. అప్పుడే చేసుకుంటాను. పెళ్లి చేసుకొని విడాకులు తీసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. అలాంటి పరిస్థితి నాకు ఎదురుకాకూడదని ఓ సందర్భంలో చెప్పారు. థగ్ లైఫ్' విషయానికి వస్తే.. మణిరత్నం - కమల్ హాసన్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రమే ఇది. సుమారు 38 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రమిది. శింబు, త్రిష కీలక పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ సినిమా నుంచి పెళ్లి సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో చిత్రబృందం పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్థాయిలో జూన్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు- చెప్పారు. ఇందులో పాల్గొన్న త్రిష.. థగ్ లైఫ్'లో అవకాశం వచ్చినందుకు సంతోషంగా భావిస్తున్నా. కమల్‌హాసన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ పంచుకోవడం నా అదృష్టం అని తెలిపారు.

## డ్రగ్స్ కేసు... ప్రముఖ నటుడు

# షైన్ టామ్ చాకో అరెస్ట్



మలయాళ ప్రముఖ నటుడు షైన్ టామ్ చాకోని కేరళ పోలీసులు అరెస్ట్ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, కుట్ర కింద అతడిపై కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాలు, మానసిక ప్రభావాలను కలిగించే పదార్థాలు (%చీణూూ%) చట్టంలోని 27, 29 సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో తదుపరి చట్టపరమైన చర్యలతో పాటు త్వరలో ఆయనకు వైద్య పరీక్ష నిర్వహించనున్నట్టు పోలీసులు తెలిపారు.కేరళలోని ఎర్నాకుళం నార్త్ పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద నటుడి అరెస్టును అధికారికంగా నమోదు చేశారు. అయితే, చాకోపై మోపిన అభియోగాలు బెయిలబుల్ అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కొచ్చి నగర పోలీసులు సమన్లు జారీ చేసిన తర్వాత చాకో శనివారం ఉదయం డ్రగ్స్ రైడ్ విషయంలో విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ వారం ప్రారంభంలో జిల్లా యాంటీ-నార్కోటిక్ స్పెషల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (డాన్సాఫ్) నిర్వహించిన నార్కోటిక్స్ రైడ్ సందర్భంగా హోటల్ నుంచి పారిపోయాడని ఆరోపిస్తూ నటుడిని అధికారులు ప్రశ్నించారు.బుధవారం రాత్రి పోలీసులు వచ్చారని గ్రహించిన చాకో తన హోటల్ గది మూడో అంతస్తు కిటికీ నుంచి రెండో అంతస్తు టెర్రస్ పైకి దూకినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి ఆయన స్విమ్మింగ్ పూల్‌లోకి దూకి మెట్ల గుండా పారిపోయినట్లు సమాచారం. ఇక, విచారణ సమయంలో తలుపు వద్ద పోలీసు అధికారులు ఉన్నారని తాను గ్రహించలేదని, వారు తనపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్న దుండగులు అని భావించానని, దీంతో తాను తప్పించుకున్నానని చాకో చెప్పినట్లు తెలుస్తోంది. కాగా, దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆయన కాల్ డేటా రికార్డులు, సందేశాల హిస్టరీని సేకరించినట్లు సమాచారం. ఎర్నాకులం సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ సి జయకుమార్, నార్కోటిక్ సెల్ అసిస్టెంట్ కమిషనర్ కేఏ అబ్దుల్ సలాం నేతృత్వంలోని బృందం చాకోను విచారించింది.

# ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు

### అందుకే జాట్‌లో ఆ సీన్ తొలగించాం



సన్నీడియోల్ హీరోగా గోపిచంద్ మలినేని తెరకెక్కించిన చిత్రం 'జాట్'. ఇటీవల విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇందులో ఓ సన్నివేశం విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే. రణ్‌దీప్ హుడా కనిపించే సన్నివేశంపై కొన్ని ప్రాంతాల్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్శకుడు తాజాగా స్పందించారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయడం తమ ఉద్దేశం కాదన్నారు. ఈ సినిమా -ట్రైలర్ కట్‌లోనే ఈ సీన్ ఉంది. దానిపై సెన్సార్ బోర్డ్ ఏ అభ్యంతరం తెలుపలేదు. అయితే సినిమాలో ఈ సన్నివేశం ఉన్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ బ్లర్ చేయాలని సూచించింది. ప్రేక్షకులు అభ్యంతరం చెప్పకముందే దీన్ని బ్లర్ చేశాం. బ్లాక్‌బస్టర్ సినిమాను ప్రతిఒక్కరూ చూస్తారని తెలిసినప్పుడు.. వారి మనోభావాలను దెబ్బతీయాలని ఏ దర్శకనిర్మాత సినిమాలు తీయరు. మేం ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటున్నాం. అందుకే దాన్ని తొలగించాం అని తెలిపారు. ఇక ఈ సినిమాలో విమర్శలకు దారితీసిన సన్నివేశాన్ని చిత్రబృందం తొలగించింది. ఆ సీన్ విషయంలో క్షమాపణలు చెబుతూ సోషల్ మీడియా వేదికగా నోట్ విడుదల చేసింది. 'జాట్' చిత్రంలోని ఓ సన్నివేశంపై నెగెటివ్ రియాక్షన్ వచ్చింది. ఆ సీన్ విషయంలో మేం బాధపడుతున్నాం. దాన్ని తొలగించాం. ఎవరి మనోభావాలూ కించపరిచే ఉద్దేశం మాకు లేదని వివరణ ఇచ్చింది.

# క్లైమాక్స్ లో కళ్యాణ్ రామ్.. ప్రశంసలే ప్రశంసలు...

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్.. ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీతో థియేటర్లలో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఆ సినిమాలో విజయశాంతి కీలక పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్ తో ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఆ మూవీ అందరినీ ఆకట్టుకుంటోంది. అయితే సినిమాలో కళ్యాణ్ రామ్, విజయశాంతి తల్లీ కొడుకులుగా నటించగా... వారిద్దరి మధ్య నడిచే డ్రామా ఫుల్ గా వర్కౌట్ అయిందనే చెప్పాలి. అదే సమయంలో మూవీలో క్లైమాక్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతీ ఒక్కరూ ఫిదా అవుతున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో జూనియర్ ఎన్టీఆర్ చెప్పినట్లు.. సినిమాకు క్లైమాక్స్ మెయిన్ అసెట్. నిజానికి తల్లీకొడుకులు కలవడమనే క్లైమాక్స్ అందరూ ఊహించినదే. కానీ ఈ సినిమాలో డైరెక్టర్ ఊహించని ట్విస్ట్ చేశారు. దీంతో క్లైమాక్స్ మాత్రం ఎవరూ గెస్ చేయని రీతిలో ఉండి ఆకట్టుకుంటోంది. తల్లీకొడుకుల మధ్య బంధమంటే ఏంటో గొప్పగా చెప్పుకునేలా క్లైమాక్స్ మెప్పిస్తుందని అంతా చెబుతున్నారు. క్లైమాక్స్ కట్టిపడేస్తుందని అంటున్నారు. అదే సమయంలో కళ్యాణ్ రామ్ పై ఓ రేంజ్ లో ప్రశంసలు కురుస్తున్నాయి. క్లైమాక్స్ లో ఆయన యాక్టింగ్ వేరే లెవెల్. తన కెరీర్ లోనే బెస్ట్ ఇచ్చారని చెప్పాలి. ఇప్పటికే పలు సినిమాలతో చెరగని ముద్ర వేసుకున్న ఆయన.. అర్జున్ సన్నాఫ్ వైజయంతి క్లైమాక్స్ తో ఎప్పటికీ సినీ ప్రియులకు గుర్తుండిపోతారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఏ హీరో కూడా ఆ క్లైమాక్స్ కు ఓకే చెప్పరని, కానీ కళ్యాణ్ రామ్.. మాత్రం ఎంతో కాన్ఫిడెంట్ గా నటించారని సినీ ప్రియులు చెబుతున్నారు. ఆయన నటించలేదని, జీవించేశారని కొనియాడుతున్నారు. అయితే క్లైమాక్స్ టైమ్ లో థియేటర్లో ఆడియన్స్ థ్రిల్ అవుతున్నారు. మరికొందరు కన్నీళ్లు కారుస్తున్నారు.



ఇంకొందరు చప్పట్లతో హోరెత్తిస్తున్నారు. మొత్తానికి అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ అంతా ఒకెత్తు.. క్లైమాక్స్ మరో ఎత్తు.. అందులో కళ్యాణ్ రామ్ నటన ఇంకో ఎత్తు. బింబిసార తర్వాత మంచి హిట్ కోసం వెయిట్ చేసిన ఆయన.. ఇప్పుడు సాలిడ్ సక్సెస్ ను అందుకున్నట్లే. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో సినిమా మెప్పిస్తూనే ఉంది. క్లైమాక్స్ కు గాను కళ్యాణ్ రామ్ ప్రశంసలు అందుకుంటూనే ఉన్నారు.

# బాలయ్య-గోపిచంద్ కాంబోలో మరో మూవీ.. త్వరలోనే షూటింగ్



టాలీవుడల్ లో నందమూరి బాలకృష్ణ హవా మామూలుగా లేదు. ఈ వయసులోనూ వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ లు కొడుతూ బాలయ్య జోరు చూపిస్తున్నాడు. ఇటీవల బాబీ కొల్లు దర్శకత్వంలో బాలయ్య నటించిన డాకూ మాహారాజ్ సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీ తర్వాత మరోసారి మాస్ సినిమాతో రానున్నారు. డైరెక్టర్ గోపిచంద్ మలినేని బాలయ్యతో రెండో సినిమాను ప్రకటించారు. వీరి కాంబోలో వీర సింహారెడ్డి వచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా బాలయ్యతో సెకండ్ మూవీ గురించి కీలక అప్డేట్ ఇచ్చారు గోపిచంద్. ప్రస్తుతం జాట్ మూవీ ప్రమోషన్ లో ఉన్న ఆయన మాట్లాడుతూ.. బాలకృష్ణతో మరో సినిమా చేయబోతున్నానని. జూన్‌లో షూటింగ్ ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఈ మూవీ పూర్తైన తర్వాత 'జాట్ 2' చేయనున్నట్లు తెలిపారు. సెకండ్ పార్ట్.. మొదటి పార్ట్ కంటే మించి ఉంటుందని చెప్పారు. బాలీవుడ్ హీరో సన్నీ దేవోల్ హీరోగా తెరకెక్కిన 'జాట్' ఈ నెల 10న థియేటర్లలో విడుదలై మంచి కలెక్షన్స్ తో దూసుకుపోతోంది.